# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
మంగళవారం
05-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## రాష్ట్రం కోసమే పొత్తు



వివరాలు 02లో..



## విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత

- ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేశాం..
- 3 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలిచ్చాం
- గత ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించింది: సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం చేతుల మీదుగా గురుకుల, పోలీసు ఉద్యోగులకు నియామక పత్రాలు

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి4:

విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఆ శాఖకు చేస్తున్న ఖర్చు భవిష్యత్ తరానికి పెట్టుబడిగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎల్బీ స్టేడియం వేదికగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఉద్యోగ నియామకాల ప్రక్రియ వేగవంతం చేసినట్లు వివరించారు. ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల కాలంలోనే వివిధ శాఖలకు సంబంధించి 30వేల ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసి నియామక పత్రాలు అందించామని ఆయన చెప్పారు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు(టీఆర్ఈఐఆర్బీ)తో పాటు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, టీఎస్‌పీఎస్సీల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 5192 మంది అభ్యర్థులకు సోమవారం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం మిగతా 2లో..

## మెట్రో రెండో దశకు ముహూర్తం

- ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5.కిలోమీటర్ల మెట్రో
- 8న శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్..








## అబద్ధాలు దోపిడీ..

### బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల నైజం ఇదే..

కాళేశ్వరం ప్రాజెక్టులో భారాస ప్రభుత్వం కుంభకోణానికి పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడానికి బదులు ఆ ఫైలును మూసేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. "మీరు తిన్నారు... మేం కూడా తింటాం" అన్నట్టుగా రెండు పార్టీల తీరు ఉందని ధ్వజమెత్తారు. 'భారాస, కాంగ్రెస్‌లు రెండింటిదీ ఒకే బాట.. ఝూట్.. లూట్ (అబద్ధాలు.. దోపిడీ)' అని విమర్శించారు.

### కాళేశ్వరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కుంభకోణం

- కాంగ్రెస్ సర్కారు ఆ ఫైలును మూసేసిందని వ్యాఖ్య
- ఆదిలాబాద్ భాజపా సభలో మోదీ విమర్శలు
- తెలంగాణ అభివృద్ధికి పూర్తి తోడ్పాటునందిస్తానని హామీ

కెరటం న్యూస్, ఆదిలాబాద్-మార్చి4:

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో రూ.7వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. దీంతో పాటు రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేశం లోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయింది. ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం మిగతా 2లో..



## కేంద్రంతో ఘర్షణ పడం

ఆదిలాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 02లో..

## 4 వారాల టైమివ్వండి!

- 'టెట్, టీఆర్టీ షెడ్యూల్‌పై సర్కారుకు హైకోర్టు షాక్

వివరాలు 02లో..



## నలుగురితో బీఆర్ఎస్ తొలి జాబితా

### సిట్టింగ్ ఎంపీలు నామా, మాలోత్ కవితకు మరో ఛాన్స్..

- కరీంనగర్‌లో వినోద్, పెద్దపల్లి నుంచి కొప్పుల..
- నేడు ఉమ్మడి పాలమూరు నేతలతో భేటీ..
- 'స్థానిక' అభ్యర్థిగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి!



కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి4:

త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి తరపున పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ రావు సోమవారం ఖరారు చేశారు. నలుగురు అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కేసీఆర్ ప్రకటించగా, అందులో ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు (ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ) స్థానాల నుంచి మాలోత్ కవితకు తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇక కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి (ఎస్సీ) నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేస్తారు.

**నేడు ఉమ్మడి పాలమూరు నేతలతో భేటీ..**

లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో భాగంగా కేసీఆర్ మంగళవారం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు లోక్‌సభ నియోజవర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో భేటీ అవుతారు. నాగర్‌కర్నూలు సిట్టింగ్ ఎంపీ పి.రాములు ఇప్పటికే మిగతా 2లో..

## చట్టాలకు మీరేమీ అతీతులు కాదు!

- లంచం, అవినీతి కేసుల్లో ప్రజాప్రతినిధులు శిక్షార్హులే..
- ఎంపీలు, ఎమ్మెల్యేల లంచాల కేసులపై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు
- గొప్ప తీర్పు: మోదీ



వివరాలు 02లో..



## ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

- ప్రభుత్వం నిర్ణయంపై 6న హైదరాబాద్‌లో ధర్నాలు
- 7న కలెక్టర్, ఆర్డీవోలకు వినతి పత్రాలు సమర్పణ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి4:

ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరుబాటకు దిగింది. 6న అన్ని నియోజకవర్గాల్లో, హైదరా బాద్‌లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కార్యాలయాల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చింది. 7న జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను కలిసి వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. తాము తెచ్చిన పథకాలకు ఆనాడు అడ్డు చెప్పి ఇప్పుడు అవే పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు నాలుక మడతేశారని విమర్శించారు. తాము ఎల్ఆర్ఎస్ తెస్తే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆనాడు కోర్ట్‌లో కేసు వేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు మిగతా 2లో..

# కేంద్రంతో ఘర్షణ పడం

**కెరటం న్యూస్, ఆదిలాబాద్-మార్చి4:**

ప్రధాని మోదీ రాకను నాలుగు కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంభందాలు కలిగి ఉండాలని తెలిపారు. ఘర్షణ వాతావరణం వస్తే ప్రజలకు మంచిది కాదని చెప్పారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, తరవాత అభివృద్ధి ఎజెండా కావాలన్నారు. పదేపదే ఘర్షణాత్మక వైఖరి వల్ల నష్టపోయేది రాష్ట్రాల ప్రజలేనని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత అనేక విషయాలను ప్రధాని దృష్టికి తీసుకని వెళ్లామన్నారు. రోణభూములు సహా అనేక విషయాలను పరిష్కరించారని అన్నారు. అదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రానికికి మోదీ పెద్దన్నలాగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తమ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం మరింత కావాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన కార్యాచరణ తీసుకున్నామని అందుకు సహకరించాలని కోరారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. 'మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి స్వాగతం.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనకబడ్డాం.. విభజన చట్టంలో 4 వేల మెగావాట్లకు బదులు 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం.. మిగిలిన 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం సహకరించాలి' అని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులను సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు గవర్నర్ తమిళిసై, సీఎం పాల్గొన్నారు.

# మెట్రో రెండో దశకు ముహూర్తం

**కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి4:**

మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 8న పాతబస్తీలో రెండో దశకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీ బీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5.కిలోమీటర్ల మెట్రో మార్గానికి పనులు మొదలుపెట్టనున్నారు. సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్‌నుమా మధ్య నాలుగు స్టేషన్లతో ఈ కారిడార్ అందుబాటులోకి రాబోతోంది. రెండో దశలో మొత్తం 70 కి.మీ. కొత్త రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం.. రూట్‌మ్యాప్‌లను ఖరారు చేసింది. అందులో భాగంగా ఈ నెల 8న రెండో దశలోని 5.5 కి.మీ మార్గానికి సీఎం శంకుస్థాపన చేయనున్నట్లు మెట్రో అధికారులు వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం మెట్రో రైలు మూడు కారిడార్‌లో 69 కి.మీ మేర అందుబాటులో ఉంది. మియాపూర్ నుంచి ఎల్బీనగర్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్, నాగోల్ నుంచి రాయదుర్గం వరకు కనెక్టివిటీ ఉంది. కొత్తగా నిర్మించే 5.5 కి.మీ. అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా నేరుగా ఫలక్‌నుమాకు చేరుకోవచ్చు. కారిడార్ 4, 5, 6, 7 మార్గాల్లో రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసిన ప్రభుత్వం.. వాటి నిర్మాణానికి శంకుస్థాపన ఎప్పుడనేది వెల్లడించాల్సి ఉంది. ఈ మార్గం రాకతో నిత్యం రద్దీగా ఉండే ఏరియాలో ట్రాఫిక్ తిప్పలు తప్పించడానికి మెట్రో ట్రైన్ మంచి మార్గం సుగమం కానుంది.. మూడు లైన్లుగా గ్రేటర్ హైదరాబాద్ లో 2017 నుంచి మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం 69కి. మీటర్ల పొడవు ఉన్న లైన్ మార్గాన్ని మొదటి దశ విస్తరణలో భాగంగా 74 కి. మీటర్లుకు పెంచుతున్నారు. ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్ లో పాత బస్తీ ప్రాంతంలో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అయితే హైద్రాబద్ మెట్రో రైల్ సంస్థ తీసుకున్న నిర్ణయంతో పాతబస్తీకి మెట్రో మోక్షం కలగనుంది. జేబీఎస్ నుండి ఎంజిబిఎస్ వరకు ఉన్న గ్రీన్ లైన్ మెట్రో మార్గాన్ని ఓల్డ్ సిటీ మీదుగా ఫలక్ నుమా వరకు పొడిగించ నున్నారు. ఈ మేరకు మార్చి 8న ఓల్డ్ సిటీలో 5 కి.మీ మెట్రో లైన్ నిర్మాణ ప్రాజెక్టుకు భూమి పూజ చేయనున్నట్లు హైద్రాబద్ మెట్రో రైల్ సంస్థ వెల్లడించింది. ఇది పూర్తి అయితే ఓల్డ్ సిటీ, ఫలక్ నుమా వైపు వెళ్లే ప్యాసింజర్స్ కు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి.

# రాష్ట్రం కోసమే పొత్తు

■ పెనుకొండ సభలో చంద్రబాబు

**కెరటం న్యూస్, పెనుకొండ-మార్చి4:**

స్వార్థం కోసం తెదేపా-జనసేన కలవలేదని.. ఆంధ్రప్రదేశ్‌ను రక్షించుకునేందుకే కలిశాయని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పెనుకొండలో నిర్వహించిన ' రా.. కదలిరా' సభలో ఆయన మాట్లాడారు. ఏది అభివృద్ధో..?ఏది దోపిడీనో.. గుర్తించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. సాగునీరు ఇస్తే చాలు.. రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. అనంతపురం జిల్లా అంటే నాకు ఎంతో ఇష్టం. అత్యంత తక్కువ వర్షపాతం ఉన్నది ఇక్కడే. కరవు జిల్లాను సస్యశ్యామలం చేయాలని తెదేపా హయాంలో సంకల్పించాం. కియా పరిశ్రమ తెచ్చి వేలమందికి ఉపాధి కల్పించాం. గొల్లపల్లి రిజర్వాయర్‌ను 18 నెలల్లో పూర్తి చేశాం. కియాలో ఇప్పటివరకు 12 లక్షల కార్లు తయారయ్యాయి. దీని వల్ల ప్రత్యక్ష, పరోక్షంగా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో బిందు, తుంపర సేద్యం మరింత పెరగాలి. 2014లో ఈ ప్రాంతం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉంది? మేం అధికారంలో ఉంటే సాగునీరు, పెట్టుబడులు, ఉపాధి పెరిగేవి. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలి. స్కీమ్‌ల్లో కూడా స్కామ్‌లు చేసే వ్యక్తి జగన్.. రాయలసీమకు తెచ్చిన పెట్టుబడులు ఏమిటో జగన్ చెప్పాలి. ఈ ఐదేళ్లలో ఏదైనా ప్రాజెక్టు నిర్మించారా? రాయలసీమకు ఏ పార్టీ మేలు చేసిందో ప్రజలు గ్రహించాలి. అభివృద్ధిలో మా పార్టీతో పోల్చుకోవద్దని జగన్‌ను కోరుతున్నాం. వివేకా హత్య కేసులో అనేక పిల్లిమొగ్గలు వేసింది ఎవరు? జాకీ పరిశ్రమ వెళ్లిపోవడానికి కారకులెవని అన్నారు. ధర్మవరాన్ని పీడిస్తున్న కేటుగాడు కేతిరెడ్డి. ఎర్రగుట్టను మింగేసిన వ్యక్తి ఆయన. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి దందాలు, దౌర్జన్యాలు పెరిగాయి. తోపుదుర్తి లెక్కలన్నీ నా వద్ద ఉన్నాయి. అకౌంట్స్ సెటిల్ చేస్తా. మా కార్యకర్తలను వేధించిన వారిపై చర్యలు తప్పవు. ఈ ఐదేళ్లలో ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? నేనిచ్చింది ఐటీ ఉద్యోగాలు.. జగన్ ఇచ్చింది వాలంటీర్ ఉద్యోగాలు. తెదేపా - జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వాలంటీర్ వ్యవస్థ ఉంటుంది. ఎవరి ఉద్యోగం తీసేయం. వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. మీకు న్యాయం చేస్తాం. వారిని వైకాపా కోసం పనిచేయవద్దని కోరుతున్నా'అని చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన వలంటీర్ వ్యవస్థపై టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'మేం అధికారంలోకి వస్తే వలంటీర్లను తీసేయం.. ఎవరి ఉద్యోగం తొలగించం. అసలు ఆ ఆలోచనే చేయం. వారికి కచ్చితంగా న్యాయం చేస్తాం. మళ్లీ చెబుతున్నా.. తప్పకుండా వలంటీర్ల వ్యవస్థను కంటిన్యూ చేస్తాం. వలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుంది. వలంటీర్లు ఎవరూ వైసీపీ కోసం పనిచేయవద్దు..' అని వలంటీర్లకు చంద్రబాబు అభయం ఇస్తూ.. ఒకింత శుభవార్తే చెప్పారు. అంతేకాదు.. టీడీపీ హయాంలో ఎన్నో ఐటీ ఉద్యోగాలు ఇస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక కేవలం వలంటీర్ ఉద్యోగాలు ఇచ్చిందని బాబు విమర్శలు గుప్పించారు. బాబు కామెంట్స్‌తో వలంటీర్లలో ఆందోళన.. భయం తొలగినట్లయ్యింది. వాస్తవానికి వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని చంద్రబాబు చెప్పడం ఇదేం మొదటిసారి కాదు. అయితే వైసీపీ మాత్రం వలంటీర్లలో లేనిపోని అనుమానాలు నూరిపోస్తుండటంతో వారిలో భయం మొదలైంది. టీడీపీ గెలిస్తే.. వలంటీర్ల వ్యవస్థ, సంక్షేమ పథకాలు ఇలా ఏవీ రావన్నట్లుగా ఇటీవల కాలంలో పదేపదే వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. దీంతో మరోసారి చంద్రబాబు పెనుకొండ సభావేదికగా కుండబద్ధలు కొట్టారు. సో.. వలంటీర్లకు నిజంగా ఇది తియ్యటి శుభవార్తే అని చెప్పుకోవచ్చు.

# అబద్ధాలు.. దోపిడీ..

(మొదటి పేజీ తరువాయి..)

సహకరిస్తుందన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తుంది. గత పదేళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మంది బయటపడ్డారని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 'రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం అని అన్నారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకింత చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్... మోదీని పెద్దన్నగా అభివర్ణించారు.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని రేవంత్ అన్నారు. గుజరాత్‌లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బందులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమిని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్‌లో రక్షణ శాఖ భూములు బదలాయించడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు. అంతకు ముందు మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి... తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా తెలంగాణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాన మంత్రికి ప్రజల తరుపున కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రామగుండంలో యూరియా కంపెనీని మోదీ ప్రారంభించారని తెలిపారు. వరంగల్‌లో వ్యాగన్ తయారీ కంపెనీకి శంకుస్థాపన చేశారన్నారు. రాష్ట్రంలో రూ.30 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు, తెలంగాణ నుంచి మూడు వందేభారత్ రైళ్లు ప్రారంభించారన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.రెండు రోజుల పర్యటన నిమితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ చేరుకున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొనేందుకు ఆదిలాబాద్ వచ్చిన ప్రధాన మంత్రికి తెలంగాణ గవర్నర్ తమిళిసై, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు. సోమవారం ఉదయం జిల్లాకు చేరుకున్న ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన సభలో మోదీ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రామగుండం ఎన్‌టీపీసీ పవర్ ప్లాంట్‌ను ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు. ఒక ప్రధాన మంత్రి ఆదిలాబాద్‌కు రావడం 41 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి.

# విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'ఇరవై ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఎల్బీ స్టేడియం వేదికగా అధికారం చేపట్టింది.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే క్రమంలో టీచర్లు వారికి మంచి సుగుణాలు అలవడేలా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురుకుల టీచర్లుగా నియా మకాలు అందుకున్న వారు తమ ఉద్యోగం కోసం అని కాకుం డా సామాజిక బాధ్యతగా పౌరులను తీర్చిదిద్దే పని చేపట్టాల న్నారు. తెలంగాణ తులసివనంలో ఒక్క గంజాయివనం కూడా ఉండరాదని కఠినంగా నిర్ణయించామని, విద్యార్థులు గంజాయి మత్తులకు అలవాటు పడకుండా వారిని సక్రమ మార్గంలో పెట్టే బాధ్యత టీచర్లదేనని అన్నారు. మీ చేతుల్లోనే వారి భవిష్యత్ ఆధారపడి వుందన్నారు. ప్రభుత్వ పాఠశాల లోనే చదివి తాను ఈ స్థాయికి ఎదిగానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో లెక్చరర్లు, టీచర్లు ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాలను ఆయన అందజేశారు. మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియం లోనే రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడిందని చెప్పారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులు, యువత పాత్ర ఎంతో గొప్పది. వారి త్యాగాలు, బలిదానాలతోనే స్వరాష్ట్రం సాకారమైంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే న్యాయం జరుగు తుందని భావించారు. కానీ, కుటుంబ పాలనలో యువత ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల పదవులు ఊడగొడితేనే.. తమకు ఉద్యోగాలు వస్తాయని యువత భావించారు. అనుకున్నట్టే చేయడంతో.. ఇప్పుడు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజాప్రభుత్వంమని నిరూపించామని, ఇకముందు మరింతగా వెళ్లేందుకు తమకు ఆశీర్వదిం చాలని అన్నారు. నాకు ఇంగ్లిష్ రాదని కొందరు అవహేళన చేస్తున్నారు. నేను జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివా. గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పొరేట్ పాఠశాలల్లో చదవలేదు. వేలాది గురుకులాలు నిర్మించామని గత పాలకులు గొప్పగా చెబుతున్నారు. ఎక్కడా వాటికి శాశ్వత భవనాలు నిర్మించలేదు. వసతులు లేని అ÷-దదె భవనాల్లో పేద విద్యార్థులు అవస్థలు పడ్డారు. రేషనలైజేషన్ పేరిట కేసీఆర్ 6 వేల పాఠశాలలను మూసివేశారు. కులవృతుల వారి పిల్లలు ఆ పనులే చేసుకోవాలని భావించారు. పేదలు గొర్రెలు, బర్రెలు, చేపలు మాత్రమే పెంచాలనట్టుగా వ్యవహరించారు. ఆయన మనవడి పెంపుడు కుక్క చనిపోతే వెటర్నరీ డాక్టర్ మీద కేసీఆర్ కేసు పెట్టారని విమర్శించారు. అయితే ఉద్యోగాలు రాక ఆత్మహత్య చేసుకున్న వారు ఎన్ని కేసులు పెట్టాలో చెప్పాలన్నారు. నూతనంగా నియమించిన 5,192 మంది లెక్చరర్లు, టీచర్లు, కానిస్టేబుల్, మెడికల్ సిబ్బందికి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను రేవంత్ రెడ్డి అందజేశారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా. నేను ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యానంటే నాడు ప్రభుత్వ పాఠశాలలో అందించిన విద్యనే కారణం. నేను గుంటూరులోనో, గుడివాడ లోనో చదువుకోలేదు.. గుంటూరులోనో, గుంటూరు మరెక్కడో చదువుకున్న కొందరు నాకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేస్తున్నారు. చైనా, జపాన్, జర్మనీలో వారికి ఇంగ్లిష్ రాదు. కానీ ప్రపంచంతోనే పోటీపడే అభివృద్ధి, ఉత్పత్తులను ఆయా దేశాలు అందిస్తున్నాయి. ఇంగ్లీష్ అనేది ఓ భాష, ప్రపంచంలో ఉద్యోగం, ఉపాధికి ఉపయోగపడుతుంది. మా రోజుల్లో నాడు ఉన్న అవకాశాలను పట్టి మేం నేర్చినంత చదువులు నేర్చుకున్నాం. నేడు ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు వచ్చే ఇంగ్లీషును నేర్పండి. మా దగ్గర చదువుకునే పిల్లలకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేసే పరిస్థితి రావద్దు. మా దగ్గర చదువుకునే పిల్లలకు మంచి భాషను, భావాన్ని దేశభక్తిని నేర్పండి. వారే రేపటి పాలకులు అవుతారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఇచ్చామని గత పాలకులు చెబుతున్నారు. వాటిలో ఎక్కడైనా మౌలిక వసతులు కల్పించారా? అందుకే మోడల్ గురుకుల పాఠశాల తీసుకురావాలని రూ.25 ఎకరాల్లో కొడంగల్ నియోజకవర్గంలో రూ.150 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాన్ని ఏర్పాటు చేస్తున్నాం' అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ నిరుద్యోగులకు మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమం జరుగుతోంది. ఇక్కడి నుంచే ఇందిరమ్మ పాలనకు శ్రీకారం చుట్టామన్నారు. ఎల్బీ స్టేడియం వేదికగా ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాల జాతర నిర్వహిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో దాదాపు 25 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను ఇప్పటివరకు అందించారని చెప్పారు. గతంలో సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం కొట్లాడేవారు.. ఇప్పుడు ప్రతి వారం ఏదో ఒక ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లపాటు గ్రూప్ 1 కి సంబంధించి ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ కాంగ్రెస్ వచ్చిన మూడు నెలల్లోనే గ్రూప్ 1 నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. నిరుద్యోగులకి నోటిఫికేషన్లు ఇవ్వడంతోపాటు.. ఉచితంగా ఎగ్జామ్స్ లో ప్రిపేర్ అవ్వటానికి ప్రతి నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురితో బీఆర్ఎస్ తొలి జాబితా









(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఆయన కుమారుడు పి.భరత్‌ను బీజేపీ నాగర్‌కర్నూలు అభ్యర్థిగా ప్రకటించింది. మరోవైపు మహబూబ్‌నగర్ సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ దక్కదనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి బీఆర్ఎస్ తరఫున ఎవరు బరిలోకి దిగుతారనే ఆసక్తి నెలకొంది. అయితే మంగళవారం నాటి భేటీ తర్వాత అభ్యర్థులను ప్రకటించే అవకాశముంది.

**'స్థానిక' అభ్యర్థిగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి!**

ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ సోమవారం వెలువడింది. దీంతో అభ్యర్థి ఎంపికపై బీఆర్ఎస్ కసరత్తు పూర్తి చేసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ముఖ్య నేతలతో సోమవారం తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ వెంకట్‌రాంరెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చర్చల అనంతరం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేశారు. మంగళవారం జరిగే భేటీ అనంతరం ఆయన పేరును అధికారికంగా ప్రకటించనున్నారు.

# 4 వారాల టైమివ్వండి!

**కెరటం న్యూస్, అమరావతి-మార్చి4:**

ఏపీ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్), ఏపీ టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్టీ) పరీక్షల షెడ్యూల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్ ఇచ్చింది. టెట్, టీఆర్టీ రెండు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వలేదని ఆక్షేపించింది. ఏపీ టెట్ చివరి తేదీ నుంచి ఏపీ టీఆర్టీ పరీక్ష ప్రారంభానికి మధ్య కనీసం నాలుగు వారాల సమయం ఉండాలని స్పష్టం చేసింది. పిటిషనర్లందరూ ఎస్‌జీటీ అభ్యర్థులే అయినందున ఆ పోస్టుల భర్తీ ప్రక్రియ విషయంలో మాత్రమే తామిచ్చిన ఉత్తర్వులు వర్తిస్తాయని స్పష్టం చేసింది. రిట్ పిటిషన్‌ను అనుమతిస్తూ వ్యాజ్యాన్ని పరిష్కరించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ సోమవారం తీర్పు ఇచ్చారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా షెడ్యూల్ మార్చాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(ఏపీ టెట్), టీచర్ రిక్రూట్ టెస్ట్(ఏపీ టీఆర్టీ) మధ్య సముచిత సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం. పెద్దిరాజు, మరో నలుగురు హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుత నోటిఫికేషన్ రద్దు చేసి టెట్, టీఆర్టీ పరీక్షల నిర్వహణకు తాజాగా నోటిఫికేషన్ జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాజ్యం ఇటీవల విచారణకు రాగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది బి.ఆదినా రాయణరావు, న్యాయవాది జవ్వాజి శరత్ చంద్ర వాదనలు వినిపించగా, ప్రభుత్వం తరఫున న్యాయవాది వి.కె.నాయుడు వాదన లు వినిపించారు. గత బుధవారం వాద నలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి నిర్ణయాన్ని వెల్లడించారు.




# చట్టాలకు మీరేమీ అతీతులు కాదు!

**న్యూఢిల్లీ, కెరటం న్యూస్-మార్చి 4:**

దేశంలోని పార్లమెంటు, విధాన/శాసన సభల సభ్యులు లంచాలు, అవినీతి కేసుల నుంచి ఎలాంటి రక్షణా పొందలేరని, వారేమీ చట్టాలకు అతీతులు కారని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఇలాంటి కేసుల్లో చట్టసభల సభ్యులు శిక్షార్హులేనని స్పష్టం చేసింది. చట్టసభ సభ్యుల అవినీతి, లంచగొండితనం భారత దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దుంప నాశనం చేస్తుందని వ్యాఖ్యానించింది. లంచాలు తీసుకుని సభల్లో ప్రసంగించడం, ప్రశ్నలు సంధించడం, ఓటు వేయడం సహా అవినీతికి పాల్పడే ఎంపీలు, ఎమ్మెల్యేలను అవినీతి నిరోధక చట్టం కింద విచారించ వలసిందేనని స్పష్టం చేసింది. ఇలాంటివారు పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ పొందలేరని పేర్కొంది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఇదే సమయంలో అవినీతి, లంచాల కేసుల విషయంలో చట్టసభ సభ్యులకు అనుకూలంగా 1998లో ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కొట్టి వేసింది. "1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 105(2), 194(2)లకు పూర్తి విరుద్ధంగా ఉంది. అందుకే ఆ తీర్పును కొట్టేస్తున్నాం" అని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా వెల్లడించింది. "1998నాటి పీవీ నరసింహారావు(నాటి ప్రధాని) కేసు విషయంలో ఇచ్చిన తీర్పుతో మేం విభేదిస్తున్నాం. ఆ తీర్పులో చట్ట సభల సభ్యులు లంచాలు తీసుకుని ఓటు వేసిన కేసుల్లో విచారణ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఇది అనేక పర్యవసానాలకు దారితీస్తోంది" అని జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. అంతేకాదు, రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేసే ఎమ్మెల్యేలు లంచం తీసుకుంటే వారిని కూడా అవినీతి నిరోధక చట్టం కింద విచారణ చేయాల్సిందేనని ధర్మాసనం తేల్చి చెప్పింది.

**గొప్ప తీర్పు: మోదీ**

**న్యూఢిల్లీ, మార్చి 4 :** జేఎంఎం లంచం కేసులో సుప్రీం కోర్టు తీర్పును ప్రధాని మోదీ ప్రశంసించారు. "గౌరవనీయ సుప్రీంకోర్టు గొప్ప తీర్పు ఇచ్చింది.. తద్వారా స్వచ్ఛ రాజకీయాలకు గ్యారెంటీ ఉంటుంది... ప్రజలకు వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుంది..." అని 'ఎక్స్'లో పేర్కొన్నారు. సుప్రీం తీర్పును కాంగ్రెస్ పార్టీ కూడా స్వాగతించింది. ఈ తీర్పు అవసరమని, ఇప్పటికే ఈ నిర్ణయం తీసుకుని ఉండాల్సిందని వ్యాఖ్యానించింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వి ఈ విషయమై ఒక వీడియో సందేశంలో మాట్లాడుతూ... ఇది ఏళ్లుగా సరిచేయకుండా ఉన్న అంశం అన్నారు. సుప్రీం తీర్పు వాంఛనీయం, అలాంటి తీర్పు ఇచ్చినందుకు వందనం.. స్వాగతం.. అన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు వారి విధులు సజావుగా నిర్వహించేందుకు మాత్రమే రాజ్యాంగం రక్షణ కల్పించిందని, లంచాలు తీసుకొనేందుకు కాదని సింఘ్వి పేర్కొన్నారు. చట్టసభల సభ్యుల అవినీతి, లంచగొండితనం దేశ పార్లమెంటరీ డెమొక్రసీ పునాదులనే పెకలించి వేస్తుందని ఆయన చెప్పారు.

# శ్వేత విప్లవానికి నాంది పలికింది ఇందిరాగాంధీ

- పాల తోనే శుభం... పాలతోనే సంపద
- పాడి పెట్టుబడులకు తెలంగాణ అనువైన ప్రాంతం
- వ్యవసాయ, పాడి పరిశ్రమకు బడ్జెట్లో పెద్దపీట
- ఐకెపి ద్వారా మహిళలకు పాడి ఉత్పత్తిలో ప్రోత్సాహకం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

దేశంలో శ్వేత విప్లవానికి నాంది పలికింది దివంగత ప్రధాని ఇందిరా గాంధీ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరిగిన 50వ డెయిరీ ఇండస్ట్రీ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించిన అనంతరం ఆయన ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల హయాంలో ఈ దేశంలో శ్వేత విప్లవానికి నాంది పడింది అని గుర్తు చేశారు. "పాలు పొంగించండి సంపద పొందండి. పాలు ఉన్నచోటే సంపద ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో పాడిరంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరించేందుకు



సిద్ధంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నదని, ఇప్పటికే ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు- రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన అనేక పారిశ్రామిక క్లస్టర్లు నిర్మించాలని ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. రీజనల్ రింగ్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు మధ్యలో డెయిరీ క్లస్టర్ అనువైన ప్రాంతమని ఈ రంగంలో భారీగా పెట్టుబడులను పెట్టాలని దేశం నలుమూలల నుంచి సదస్సు కు హాజరైన మీ అందరిని ఆహ్వానిస్తున్నామని కోరారు. నాగరిక సమాజం ఉన్న నాటి నుంచి పాడి పరిశ్రమ ఉందన్నారు. ఇప్పటికీ కూడా అత్యధికంగా ఈ పరిశ్రమ అసంఘటిత రంగంలోనే కొనసాగుతుందని, దీనిని సంఘటిత రంగం వైపు తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అన్ని రకాలుగా అనువైన ప్రాంతమని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. పాడి రంగంలోకి లక్షలాదిగా ఉన్న డ్వాక్రా మహిళలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో ఉన్న ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ద్వారా మహిళల ఆర్థిక చేయుత కు వడ్డీ లేని రుణాలను అందించడం వల్ల గ్రామీణ ప్రాంతంలోని మహిళలు పాడీ ఆవులను కొనుక్కొని పాల ఉత్పత్తి ద్వారా ఆర్థిక స్వావలంబన చెందే వారని గుర్తు చేశారు. గత తొమ్మిది ఏండ్లుగా ఈ పథకం పక్కన పెట్టడం వల్ల గ్రామీణ మహిళలు ఆర్థికంగా కుంటుపడటానికి గత ప్రభుత్వం కారణమైందన్నారు. మా ప్రభుత్వం త్వరలో ఈ పథకాన్ని పుణ ప్రారంభించి మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించ బోతున్నామని ప్రకటించారు. పాడి పరిశ్రమ అనేది ఓ పెద్ద ఆర్థిక కార్యకలాపం మాత్రమే కాదని, మన సామాజిక సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం కూడా అని అన్నారు. వ్యవసాయం అనుబంధ రంగాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అవగాహనతో ముందుకు వెళు తుందన్నారు.తాజా బడ్జెట్లో పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ రంగానికి గత ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో 1,863 కోట్ల రూపాయలు కేటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ఈ వార్షిక బడ్జెట్లో 2,002 వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే 139 కోట్ల రూపాయల నిధులను పెంచామని వివరించారు. పాడి పరిశ్రమలో 70 శాతం శ్రమ మహిళలదేనని, మహిళా పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు. హైదరాబాదు నగరంలో 35 సంవత్సరాల తర్వాత ఇండియా డెయిరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కావలసి ఉండగా ఈరోజు ఆదిలాబాద్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం ఉండటంతో అక్కడికి వెళ్లినప్పటికీ నా ద్వారా సీఎం గారు ప్రత్యేక సందేశాన్ని ఈ కాన్ఫరెన్స్ కు అందించాలని పంపించినట్లు చెప్పారు. పాడి రంగంలో గణనీయ అభివృద్ధి సాధించిన వారికి శాలువాలు కప్పి జ్ఞాపకలను అందజేసి సత్కరించారు. అనంతరం ఎగ్జిబిషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన పాడి ఉత్పత్తుల స్టాల్స్ ను సందర్శించారు.

# సత్తుపల్లి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాం

## మంత్రి పొంగులేటి శీనన్న

**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

సత్తుపల్లి అభివృద్ధి లో వందశాతం సహకరిస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి సత్తుపల్లి మునిసి పాలిటీ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు. మునిసి పాలిటీ బడ్జెట్లో 2024-25 వార్షిక బడ్జెట్ కౌన్సిల్ ఆమోదం పిదప ప్రభుత్వానికి సమర్పిం చాల్సి వుంది. సమావేశంలో 2024-25 అంచనా బడ్జెట్, 2023-24 సవరణ బడ్జెట్ ప్రవేశపెట్టారు. 2024-25 వార్షిక బడ్జెట్లో ప్రారంభ నిల్వ రూ. 256.48 లక్షలు కాగా, సాధారణ వ్యయము 851.99 లక్షలు, మొత్తం సాధారణ వ్యయము 1108.47 లక్షలుగా చూపారు. 2024-25 సంవత్సరంలో క్యాపిటల్ ఆదాయం రూ. 2718.56 లక్షలుగా, మొత్తం ఆదాయం 3827.03 లక్షలుగా ప్రవేశపెట్టారు. 2024-25 సంవత్స రంలో సాధారణ వ్యయం 1095.63 లక్షలు కాగా, క్యాపిటల్ వ్యయం 2718.56 లక్షలు, మొత్తం వ్యయం 3814.19 లక్షలు, మిగులు 12.84 లక్షలుగా ఉంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పదవులు శాశ్వతం కాదని, పదవి వచ్చినప్పుడు, ఆ పదవికి వన్నె తెచ్చేవిధంగా, మెరుగైన సేవలతో ప్రజల మనస్సులో శాశ్వతంగా ఉండాలన్నారు. సత్తుపల్లి ని అభివృద్ధి లో ముందంజలో తీసుకువెళ్లాడానికి చర్యలు చేపడతామన్నారు. మంజూరు నిధులు విడుదల చేస్తామని, అవస రమయ్యే నిధులు ఇస్తామని ఆయన. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. భవిష్యత్తులో జనాభా ప్రాతిపదికన అన్ని డివిజన్లకు నిధుల కేటాయింపు చేయాలన్నారు. త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఏ ఒక్క ఇంటికి త్రాగు నీరు రాలేదని ఫిర్యాదు వుండకూడదన్నారు. స్వంత ఇంటిని ఏ రకంగా చక్కదిద్దుకుంటామో, రాబోయే రోజుల్లో సత్తుపల్లి మునిసిపాలిటీ ని చక్కదిద్దా లన్నారు.సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి మాట్లాడుతూ, మునిసిపాలిటీ లో



దుబారా, వృధా ఖర్చు అరికట్టాలన్నారు. మోటార్ల, ట్రాక్టర్ల రిపేర్లకు జవాబుదారీ ఉండాలన్నారు. సిబ్బంది హాజరు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రెయి న్స్ ల నిర్వహణ సరిగ్గా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై సత్వరం స్పందించాలని, అభివృద్ధి కి సహకరిం చాలని అన్నారు.అంతకుముందు సత్తుపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన డా. మట్టా రాగమయి, సత్తుపల్లి మునిసిపాలిటీ ఎక్స్ ఆఫీషియో సభ్యురా లిగా ప్రమాణస్వీకారం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ ఎస్. మహేష్, వైస్ చైర్ పర్సన్ సుజలా రాణి, కమీషనర్ రవి బాబు, కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంచీపురం వరమహాలక్ష్మి షాపింగ్ మాల్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మల్లు నందిని



(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)

ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు, కస్బా బజార్లోని కాంచీపురం వరమహాలక్ష్మి షాపింగ్ మాల్స్ ను శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క సతీమణి మల్లు నందిని సోమవారం లాంఛ నంగా ప్రారంభించారు. సోమవారం ఉదయం ఖమ్మం నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజ న్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్ తదితరులతో కలిసి మల్లు నందిని తొలుత కస్బా బజార్లోని కాంచీపురం మహాలక్ష్మి షో రూమ్ కు వెళ్లి ప్రారంభించారు. అనంతరం బైపాస్ రోడ్ లోని ఇదే షో రూమ్ ను నందిని ప్రారంభించారు. వేదమంత్రాలు చదువుతుండగా వేద పండితులు ఆశీర్వచనం నడుమ మల్లు నందిని, శ్రీ త్రిదండి అహోబిల



రామానుజ జీయర్ స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్స్ ను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరే టర్లు, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

**సంస్థ యొక్క 59వ స్టోర్ ఇది**

ఎథ్నిక్ అపెరల్ రిటైలర్ సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసే దిశగా, కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్‌లో ఖమ్మంలోని బైపాస్ రోడ్‌లో తమ 59వ స్టోర్‌ను ప్రారంభించింది. దీనితో పాటుగా కస్బా బజార్‌లో ఉన్న కళామందిర్ స్టోర్‌ను కాంచీ పురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్లోకి మార్చి ంది.ఈ స్టోర్ ను శ్రీ త్రిదండి అహోబిల రామానుజన జీయర్ స్వామి ప్రారంభించారు. తెలం గాణలో సంస్థకు ఇది 26వ స్టోర్. ఈ స్టోర్ బనా రసి, పటోలా, కోట, పైథాని, ఆర్గాంజ, కుప్పడం మరియు కాంచీపురం పట్టు చీరలు వంటి ప్రీమి యం ఎథ్నిక్ చీరలు %డ% వివాహ, అకేషన్ వేర్ కోసం హ్యాండ్లూమ్‌లను అందిస్తుంది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు తమిళ నాడులో విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహి స్తున్న సంస్థ, అల్ట్రా-ప్రీమియం మరియు ప్రీమి యం చీరలు, లెహంగాల తో పాటుగా పురుషులు మరియు పిల్లల సంప్రదాయ వస్త్ర శ్రేణి సహా అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది. సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో రిటైల్ కార్యకలాపాలను విస్తరింపజేస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ఇప్పటికే తెలంగాణా లో మమ్మల్ని సాదరంగా స్వాగతించారు. ఈ కారణం చేతనే ఇక్కడ మాకు అత్యధిక సంఖ్యలో స్టోర్ లు వున్నాయి. ప్రణాళికాబద్ధమైన రిటైల్ విస్తరణ వ్యూహం ద్వారా, ఎత్నిక్ వేర్ మార్కెట్‌లో మా కార్యకలాపాలను విస్తరించడం ద్వారా వృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉన్నాము.." అని అన్నారు. "2023 ఆర్థిక సంవత్సరంలో, తమ మొత్తం ఆదాయం లో 44.90శాతం ను తెలం గాణ అందించిందని గుర్తించాము. తెలంగా ణలో మరో అధ్యాయానికి తెరతీసే ప్రయాణాన్ని ప్రారం భించినందున, మా విజయ పథాన్ని కొనసా గించడానికి సిద్ధంగా ఉన్నాము "అని ప్రసాద్ చలవాడి తెలిపారు. భారతదేశపు అతిపెద్ద చీరల మార్కెట్ కావడంతో పాటుగా చీరల విక్రయాలలో 50శాతం వాటా కలిగిన దక్షిణ భారత మార్కెట్‌పై దృష్టి పెట్టాలని ఎస్ ఎస్ కే ఎల్ యోచిస్తోంది.

# పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు ఖాయం

- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- రాష్ట్రంలో కాంగ్రెస్ విధానాలు హర్షణీయం
- ఒక్కొక్కటిగా ప్రకటించిన హామీలు అమలు
- మెగా డీఎస్సీ ప్రకటించిన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పార్లమంటే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించి 11062 ఉద్యోగ నియమాకాలను చేపట్టినందుకు సోమవారం తన నివాసంలో నగర కాంగ్రెస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీ ల్లో ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల సమ యంలోనే 90 శాతం పూర్తి చేసిందని, ఆరుగ్యారెం టిలో నాలుగు గారెంటీలు రూపు కార్యాచరణలో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో వెనకడుగు వేయడం లేదని తెలియజేశారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ప్రకటిం చిన ప్రభుత్వం 11062 ఉద్యోగ నియమాకాలు చేపట్టడం అభినందించదగిన విషయమని అన్నా రు. రాష్ట్రంలో మారు మూల గ్రామం వరకూ అభి వృద్ధి సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని, గత ప్రభు త్వంలో ఉన్న దళారులు, కమీషన్ల వ్యవస్థ పూర్తిగా రద్దు అయిందని అన్నారు. కాంగ్రెస్ అంటే అభి వృద్ధి అని మరో మరో రాష్ట్రంలో రుజువు అయిం దని వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని



ప్రతి ఒక్కరూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి దేశం, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# పోతురాజు మనీషా కుటుంబానికి ఆర్థిక సహాయం

**బయ్యారం, కెరటం న్యూస్ ప్రతినిధి**

బయ్యారం ఎస్సీ కాలనీ చెందిన పోతురాజు మనీషా నాగరాజు గత కొంతకాలంగా ఎంఎంఎన్ (నరాల బలహీనత, కండరాల పనిచేయకపోవడం) వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుందన్న మనీషా కుటుంబ సభ్యులకు ఈరోజు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ %జు% నరేష్ గారు 5500/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలకు ఎంతో కొంత మాకు తోచిన సహాయం చేస్తున్నాము. అందులో భాగమే కొన్ని రోజులుగా బయ్యారం ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తుడుం రాజేష్ వాట్సప్ గ్రూపులలో పెడుతున్న మెసేజ్ లు చూసి పోతురాజు మనీషా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించామని, మన సహాయం వీరి సమస్యను పూర్తిగా పరిష్కరించలేకపోయినా మన వంతు చేయగలిగిన ఆర్థిక సాయం అందించి పోతురాజు నాగరాజు భార్యకి వైద్య సహాయానికి తోడ్పడుతోందని, అలాగే దాతలు, పెద్దలు, మానవతవాదులు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సిబ్బంది సిహెచ్ లక్ష్మయ్య, జి రంజిత్, పి హరి కృష్ణ, ఎస్ మోహన్ రావు, వై మధు తదితరులు పాల్గొన్నారు.



# శెట్టి రంగారావుని పరామర్శించిన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని

**ఖమ్మం బ్యూరో, మార్చి 4, కెరటం న్యూస్**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 58వ డివిజన్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావును సోమవారం పరామర్శించారు. ఈయనకు కొద్ది రోజుల క్రితం కాలుకు శాస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న మల్లునందిని ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారం విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పసుపులేటి దేవేందర్, 58వ డివిజన్ నాయకులు నల్లమల వేణు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# మధిర శివాలయం వద్ద ఏర్పాట్లు పరిశీలన

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఈనెల 8న జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా మాజీ ఛైర్మెన్ పాటిబండ్ల సత్యంబాబుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు గారు, టౌన్ ఎస్ఐ నారా బోయిన సంధ్య గారు, భక్తులు రాక సందర్భంగా అవసరమైన వసతులపై పలు చూసిన పోలీసు అధికారులు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మాగం ప్రసాద్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ షేక్ జహంగీర్ రహీం, బాహటం శ్రీనివాసరాజు వనజ తదితరులు పాల్గొన్నారు.

# టిజిటి ఇంగ్లీష్‌కి ఎంపికైన బాజోజు శృతి

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**



మధిర నివాసి బాజోజు జ్ఞానేశ్వర చారి స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ జడ్పిహెచ్ఎస్ కలకోట, సతీమణి శ్రీమతి బాజోజు శృతి ఇటీవల జరిగిన నియామక పరీక్షల్లో నెగ్గి టి.జి.టి ఇంగ్లీషు ఉపాధ్యాయినిగా ఎంపికైంది. శృతి డిగ్రీ చదువుతూ ఉన్నప్పుడే వివాహమైనప్పటికీ భర్త జ్ఞానేశ్వర చారి,తండ్రి చిలకమర్రి రామకృష్ణ ఆర్.ఎం.యస్ ఉద్యోగి, ప్రోత్సాహం మేరకు ఎం.ఎ. ఇంగ్లీష్,బి.ఎడ్,టెట్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయింది.వీరికి ఇద్దరు పిల్లలు కౌటిల్య,అద్వైత.ఒక ప్రక్క కుటుంబాన్ని,పిల్లల్ని సంరక్షిస్తూ ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల మధిర ఎంఈఒ.వై.ప్రభాకర్ రావు,ఉపాధ్యాయులు బూసా.కోటేశ్వర రావు,సిహెచ్.వి.రవి,ఎండి.రఫీ మరియు ఇతర ఉపాధ్యాయులు,స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా జూనియర్ కాలేజీ లెక్చరర్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తుంది.




# జాతీయ స్థాయి ప్రదర్శనకు తరలిన రైతులు

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిది**

జాతీయస్థాయి ఉద్యాన ప్రదర్శన కొరకు జిల్లా నుండి బయలుదేరిన ఉద్యాన రైతులు ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు బెంగళూరులో జరుగుతున్న జాతీయస్థాయి ఉద్యాన ప్రదర్శనకు ఖమ్మం జిల్లా నుండి 50 మంది రైతులు తరలి వెళ్ళనున్నారు. దీనికి గాను ఖమ్మం ఉద్యాన శాఖ రైతుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసింది. ఈ బస్సు యాత్రను జిల్లా ఉద్యాన అధికారి జి అనసూయ ప్రారంబించడం జరిగినది. ఈ ఉద్యాన ప్రదర్శనలో మేలైన కొత్త రకం వంగడాలు, సాంకేతిక సలహాలు, మేలైన సాగు పద్దతులు జాతీయ స్థాయిలో పండే పంటల వివరాలు ప్రదర్శనలో ప్రదర్శిస్తారు.ఉద్యాన ప్రదర్శనకు జిల్లా నుండి ఉద్యాన అధికారులు ఏ.వేణు, జి నగేష్ మరియు రైతులు నల్లమల వెంకటేశ్వరరావు, వీరబాబు, రవీందర్ రెడ్డి తదితర రైతులు ఖమ్మం నుండి ఈరోజు సాయంత్రం బయలుదేరారు.




# కేసీఆర్‌ను కలిసిన చింతనిప్పు కృష్ణ చైతన్య

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

హైదరాబాద్ తెలంగాణ భవన్లో ఖమ్మం పార్లమెంటరీ ముఖ్యనేతల సమావేశం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారిని ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య మర్యాద పూర్వకంగా కలిశారు.




# గార్లలో వ్యాసరచన పోటీలు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్నటువంటి తొమ్మిదవ తరగతి విద్యార్థిని ,విద్యార్థులకు తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతి ప్రధా నోత్సవ కార్యక్రమంలో కుంట హారిక ,పూనేం పూజిత, ఎస్.కె అనాజ్ మరియు నవ్య లకు ఆంగ్ల నిఘంటువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెగ రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ నాయక్, తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ,మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగావత్ భాస్కర్ నాయక్, తెగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్ల నాగేశ్వరరావు, ఎస్ వెంకటే శ్వర్లు,సంఘ నాయకులు శ్రీనివాస్ , రాంచందర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు...

# ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ

- హైదరాబాద్‌లో జరిగిన పార్టీ ఖమ్మం జిల్లా నేతల సమావేశంలో ఈ మేరకు చర్చించి, ప్రకటించిన కేసీఆర్
- పార్టీ శ్రేణుల హర్షం - వాడవాడలా సంబురాలు

**(ఖమ్మం బ్యూరో, మార్చి 04, కెరటం న్యూస్)**

అంతా ఊహించినట్లే బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసీఆర్ ఖరారు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించి, ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంపీగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన నామ నాగేశ్వరరావు 2009, 2019 లోక్ సభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో సునాయాసంగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పై 1 లక్షా 68 వేల 62 ఓట్ల భారీ మెజార్టీతో ఖమ్మం ఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు . ఆ తర్వాత నుంచి పార్టీ లోక్ సభా పక్ష నేత గా లోక్ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వాణిని బలంగా వినిపిస్తూ తనదైన శైలిలో ప్రజల మద్దతుతో ముందుకు దూసుకు పోతున్నారు. 2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బీఆర్ ఎస్ లో 2019 మార్చి లో జాయిన్ అయి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి, ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు. పూర్వ వరంగల్ జిల్లా డోర్నకల్ మండలం బలపాల గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో నామ ముత్తయ్య, నామ వరలక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. పారిశ్రామికవేత్తగా బహుముఖంగా రాణించిన నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కూడా తన మార్క్ రాజకీయంలో దూసుకెళుతూ తనదైన ముద్ర వేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నామ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు గురించి లోక్ సభలో పెద్ద ఎత్తున గళం వినిపించారు. కేసీఆర్ , కేటీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీ కేంద్రంగా అవిశ్రాంతంగా పోరాడుతూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకే కేసీఆర్ ఆయన అభ్యర్థిత్వాన్ని మళ్లీ ఇప్పుడు ఖరారు చేశారు.నామ అయితేనే అందర్నీ కలుపుకుపోయి సునాయాసంగా ప్రత్యర్థిపై ఘన విజయం సాధిస్తారని కేసీఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు.



**హర్షం - సంబురాలు**

నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షద్వానాలు వ్యక్తమవుతు న్నాయి. అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబు రాలు చేసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించు కుంటామని పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నాయి.

# సీసీ రోడ్డు, నిర్మాణ పనులకు శంకుస్థాపన



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్ల మండలం పరిధి లో గోపాలపురం లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వరంలా మారిందని గోపాలపురం ఎంపీటీసీ ధనియాకుల రాజకుమారి అన్నారు. గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామపంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 36 లక్షల 14వేల రూపాయలతో నిర్మిస్తున్న మన ఊరు మనబడి ప్రహరీ గోడ కిచెన్ టాయిలెట్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ధనియాకుల రాజకుమారి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రారంభించిన నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజా పాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5 లక్షల కవరేజి మహాలక్ష్మి కింద రూ.500కే గ్యాస్ సిలిండర్గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ను ప్రారంభించిందని కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను నమ్మి ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. అందుకే ఆర్థిక ఇబ్బందులున్నా చిత్తశుద్ధితో ఒక్కో పథకం తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్‌రెడ్డి గారు అమలు చేస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏఈ శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ వేణు గోపాల్ రెడ్డి కార్యదర్శి సరస్వతి వీరయ్య మేస్త్రి హెచ్ఎం పద్మ పిఎస్ హెడ్మాస్టర్ రామచంద్రు గ్రామ పెద్దలు కొండలరావు ,ఉపేందర్, రుక్మా రావు, కొండలరావు, గోస్ నగేష్, శ్రీనివాస్, రామ కృష్ణ, సుమంత్, హనుమంతరావు, ఎర్రబోయిన శీను, మీగడ శీను, మాధవరావు,బిక్షం, శంకర్ తదితరులు ఉన్నారు..

## జర్నలిస్ట్ ల సమస్యల పై మంత్రి పొంగులేటికి

# టియుడబ్ల్యూజే వినతి



**సత్తుపల్లి, మార్చి 04, కెరటం న్యూస్ ప్రతినిధి**

దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టి.యు. డబ్ల్యూ.జే - హెచ్ 143 సత్తుపల్లి డివిజన్ నాయకులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాఘమయి లకు వినతిపత్రం అందజేశారు. సోమవారం సత్తుపల్లి వచ్చిన మంత్రి పొంగులేటిని టి.యు.డబ్ల్యూ.జే డివిజన్ అధ్యక్షులు జమ్మల రాజేష్ రెడ్డి అధ్యక్షతన జర్నలిస్టులు కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి పొంగలేటి ఎమ్మెల్యే మట్టతో జర్నలిస్ట్ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కోశాధికారి తోట కిరణ్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో దిగువ మధ్యతరగతి, నిరుపేద కుటుంబాల జర్నలిస్ట్ లు పెరిగిన ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజు లతో జీతాలు లేని జర్నలిస్టుల బ్రతుకులు భారంగా మారుతున్నాయనీ వివరించారు. దశాబ్దాల కలగా మిగిలిపోయిన జర్నలిస్టుల ఇళ్ళు, ఇంటి స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరిస్తూ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జే డివిజన్ నాయకులు బోల్లిపోగు సురేష్, నర్రా అరుణ్, పూరేటి శ్రీనివాస్, ఈదుల రమేష్, బేతి ఆనంద్, ఎస.కే రఫీ, నల్లంటి మోహన్, ఎం.డి మేహరాజ్, బండారు ఉమా, లంకా రాజేష్, మారోజు అశోక్, రాంప్రసాద్, బట్రా శ్రీను, ఎస్.కే జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

# తెలిపిన మల్లు నందిని విక్రమార్క



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

సోమవారం మధ్యాహ్నం ఖమ్మం కృష్ణ పంక్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్య సంకల్ప సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క ని శాలువా తో సన్మానించి మేమొంటో అందించిన సత్య సంకల్ప సేవా సంస్థ సభ్యులు. ఈసందర్భంగా నందిని విక్ర మార్క మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మహిళలు లేనిది రోజు గడువుదు మహిళలను అమ్మ వారి రూపాలుగా భావించి గౌరవింపబడినప్పడే సమాజం బాగుంటుంది అని మహిళా శక్తి సామర్థ్యాలు తోనే ప్రపంచం ముందుకు వెళుతుందని తరాల నుండి మహిళలు తమ పై రుద్దబడిన అనేక ఆంక్షలు, వివక్షత,దోపిడీలకు వ్యతిరేఖంగా పోరాడుతూ, అవరోధాలను అధిగమిస్తూ రాజకీయ సామాజిక సాంస్కృతిక ఆర్థిక రంగాలలో సాధించిన విజయాలను ఉత్సహభరితంగా, స్పూర్తి దాయకంగా మననం చేసుకుంటూ సమానత్వ సాధనలో మరింత పురోగమించడానికి ప్రతి ఏటా మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటాము అని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాల్లో పాల్గొనడం సంతోషకరం అని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు మెమోంటోలు అందించారుఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మురిసిన అరుణ పతాక


- ఖమ్మంలో ప్రజాపంథా మాస్ లైన్ జాతీయ మహాసభలు
- తరలివస్తున్న కామ్రేడ్లు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ఖమ్మంలో మార్చి 4వ తేదీన (డి వీకే,భాస్కర్ నంది నగర్) భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మొదటి రోజు మహాసభల ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని పిసిసి సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ కార్యదర్శి సుభాష్ దేవ్ ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆహ్వానం పలికారు. రుణోదయ సాంస్విక సమైక్య కళాకారులు ఓ అరుణ పతాకమా చే గోనుమా రెడ్ సెల్యూట్, బాంబు ల వర్షం కురిసినా బారు పిరంగలు మోగిన ఎత్తిన జండా దించకోయ్ అరుణ పతాకకు జై పాటలు పాడారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి సందేశం ఇచ్చారు. ప్రతినిధులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా మహాసభలకు హాజరైన జర్మన్ కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్ పిడి నాయకులు సుష ప్రసంగిస్తూ ప్రపంచంలో సంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలు ఉన్నాయనీ, వీటికి వ్యతిరేకంగా పోరాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న భారతదేశ పరిస్థితులను విశ్లేషిస్తూ వాటిని మార్చుకొని ఒక పార్టీగా మాసులైన్ గా ఏర్పడటం అభినందని యమన్నారు. ఇదే భారతదేశానికి మంచి మార్పుగా విశ్లేషించారు. అంతర్జాతీయ ఉద్యమానికి కూడా చాలా ఉపయుక్తం అవుతున్నదన్నరు నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మసాల్) కేంద్ర నాయకులు ఠాగూర్ కనాల్ మాట్లాడుతూ, మూడు విప్లవ పార్టీలు కలిసి ఒకే విప్లవ పార్టీగా ఏర్పడటం అంతర్జాతీయ ముఖచిత్రంలో కూడా ఇది ఫస్తున్నదనారు. ఇరుదేశాలలోప్రజలు, మహిళలపై దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. ఒకే మతం ఒకే సంస్కృతి పోతున్నదని అన్నారు. భారత్లో ని బహుళ విధానం స్థానంలో ఒకే మతం ఒకే నేషన్ తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి పనిచేస్తున్నది అన్నారు. నేపాల్‌లో రాజ్య వ్యవస్థ పోయి గణతంత్ర వ్యవస్థ వచ్చిందని అది ఇంకా ప్రజాస్వామ్యం వైపు ప్రయాణం పూర్తి కాలేదు అన్నారు. మళ్లీ నేపాల్‌లో నిరంకుశ రాచరికం పునరుద్ధరణ కోసం ఓడిపోయిన పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.భరత్ లో ఆర్ఎస్ఎస్ నిరంకుశత్వన్ని నెలకొల్పటానికి ధర్మం పేరు మీద ప్రయత్నిస్తున్నారు.




ఇరుదేశాలలో గణతంత్ర రాజ్యాలను నిర్మూలన చేసి, నిరంకుశ రాజ్యాలను తేవాలని పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీలంక నుండి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని పంపారు. యూనిటీ కమ్యూ నిస్ట్ పార్టీ నాయకులు మురుగేషన్ పరస్రామన్ ప్రసంగించారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ నాయకులు సందేశం ఇచ్చారు. జర్మమన్ కమిషనర్ పార్టీ నాయకులు మహాసభలో పాట పాడారు. అదేవిధంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు అమరవీరులను గానం చేశారు.మహాసభలు ప్రారంభానికి ముందుగా ప్రతినిధులు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. మాసాల వేదిక మీద యూనిటీ మహాసభల ఆర్గనైజింగ్ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటి రంగారావు, సుభాష్ దేవ్, సంజయ్ సింగ్ వి, దేవత శర్మ కే రమా, కేజీ రామచందర్, రిషి, కెచ్చేలా రంగయ్య, గోకినేపల్లి వెంకటే శ్వరరావు, దినేష్ గోహైన్, అలెక్,తదితరులు వేదిక మీద ఆసిన్ లైనారు. మహాసభ హాలు నినాదాలతోకూడిన ఫ్లెక్సీలతో అలంకరించినారు.



# గృహ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పిటిసీ, ఎంపీపీ

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకాన్ని ఈరోజు గార్ల మండల కేంద్రంలో జడ్పిటిసి సభ్యులు శ్రీమతి జాటోత్ ఝాన్సీ లక్ష్మి, ఎంపీపీ బట్టు నాగరాజు, ఎంపిటిసి సభ్యులు మాలోత్ వెంకట్ లాల్ ,గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ,విద్యుత్ శాఖ అధికారి మహేంద్ర బాబు తో కలిసి జీరో కరెంట్ బిల్లును లబ్ధిదారులకు అందజేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఈరోజు గృహ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చి పేద ప్రజల బతుకులు వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు , ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది ఫోర్ మెన్ కే సాంబమూర్తి మరియు లైన్ మెన్లు, నరేష్ అసిస్టెంట్ లైన్మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.




# రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ రేసులక్ష్మి

**కెరటం న్యూస్ మార్చి 4 దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం. మండలకేంద్రం లక్ష్మీనగరంలో ప్రతి వాడ జగదీష్ ఈ వద్దనుండి అల్లాడి వెంకటేష్ ఇంటి వరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 5లక్షల రూపాయలతో నిర్మించనున్న సి సి రోడ్డుపనులకు దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మీ. జడ్పిటిసి తెల్లం సీతమ్మ లు కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు ఈకార్యక్రమంలో బి అర్ ఎస్. పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు.పార్టీ అధికార ప్రతినిధి ఎం డి జానిపాషా. పార్టీ ప్రచారకమిటి అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు. అల్లాడి వెంకటేష్ లక్ష్మీనగరం మాజీ ఉపసర్పంచ్ గుడ్ల రాంబాబు .పార్టీ నాయకులు కొండపల్లి నరేంద్ర పొడకలపల్లి శ్రీను,మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలించిన 30 ట్రక్కుల ఇసుకను సీజ్ చేసిన దుమ్ముగూడెం తహసిల్దార్.

**కెరటం న్యూస్ మార్చి 4 దుమ్ముగూడెం**

మండల కేంద్రం లక్ష్మీనగరంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకుకి ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి నది నుండి అక్రమంగా 30 ట్రక్కుల ఇసుక తరలించి నిల్వ చేయగా విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం తాసిల్దార్ చంద్రశేఖర్ సోమవారం బంకు నిర్మాణ స్థలం వద్దకు వెళ్లి నిల్వచేసిన ఇసుక కు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో సీజ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నర్సాపురం చిన్న అరుణాచలం ఆలయంలో 6న షాపులు వేలం పాట

**కెరటం న్యూస్ మార్చి 4 దుమ్ముగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో గల ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం లో రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అభివృద్ధి నిమిత్తం నాలుగు పూజా ద్రవ్యాల షాపులు ఏర్పాటు చేసుకొనుట కొరకు (ఒక రోజు) బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ బహిరంగ వేలం నిర్వహించ నున్నట్లు ఆసక్తి గల వ్యాపారులు ఈ బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆలయ వ్యవస్థాపకులు శివ నాగ స్వామి తెలిపారు




# మావోయిస్టులారా జనజీవన స్రవంతిలో కలవండి పోలీసు శాఖ పిలుపు

**(కెరటం న్యూస్ మార్చి 4 దుమ్ముగూడెం)**

మావోయిస్టులారా మీరు జన జీవన స్రవంతిలో కలవండి అంటూ పోలీస్ శాఖ పిలుపునిచ్చింది ఈ మేరకు మావోయిస్టులారా మీరు జనజీవన స్రవంతిలో కలవండి అందుకు మీకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుంది అనే ఉద్దేశ్యం తో ముద్రించిన ఫ్లెక్సీలను సోమవారం దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో పెడబండి రేవు క్రాస్ రోడ్ వద్ద, పెద్దనల్లబెల్లి జంక్షన్ వద్ద, చిన నల్లబెల్లి జంక్షన్ వద్ద, ములకపాడు క్రాష్ రోడ్ వద్ద మిక్సీలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు కేశవరావు గణేష్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# అగ్నికి ఆహుతైన సుబాబుల్ తోట

## సుమారుగా రూ. 20 లక్షల పంట నష్టం జరిగిందన్న రైతులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన తీర్థాల సత్యనారాయణ , వాసి రెడ్డి సీతాపతి, కొంగర రంగయ్య, వాసిరెడ్డి శ్రీనివాస్ రావు అనే రైతులకు దిన సుమారు 20 ఎకరాల సుబాబులు తోట అగ్ని ప్రమాదానికి గురైంది. అగ్ని ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న ఫైర్ అధికారులు వెంటనే స్పందించి ఫైర్ ఇంజన్ ద్వారా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చి మరింత నష్టం జరగకుండా నివారించారు. అగ్ని ప్రమాదంలో పంట సుమారుగా 20 లక్షల విలువ కలిగి ఉంటుందని రైతులు తెలియజేశారు. ప్రభుత్వం నుండి రైతులకు పంట నష్టాన్ని అందించవలసిందిగా బాధిత రైతులు కోరుతున్నారు.